# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in   ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం   తెలుగు దిన పత్రిక

సంపుటి : 02   సంచిక : 111   క్రిష్ణా, శుక్రవారం 16 - 01 - 2026   పేజిలు : 4   వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## నెల సంపాదన ఒక్కరోజులో..

## జాలర్లకు చిక్కిన అరుదైన చేప



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 15,** సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులకు సంక్రాంతి పండగ రోజు జాక్‌పాట్ తలిగింది. వలకు అరుదైన చేపలు చిక్కడంతో వారి పంట పండింది. అనకాపల్లి జిల్లాలోని ఓ తీరప్రాంత గ్రామంలోని మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లారు. చేపల కోసం వల విసరగా.. అందులో మూడు అరుదైన కచిడి చేపలు చిక్కాయి. అనంతరం వాటిని స్థానికంగా వేలం వేశారు. వీటిని కొనుగోలు చేయడానికి స్థానిక వ్యాపారులు పోటీపడ్డారు. వేలంలో మూడు చేపలకు కలిసి రూ. లక్షకు పైగా ధర పలికింది. దీంతో నెల రోజుల పాటు కష్టపడి సంపాదించే డబ్బులను ఒక్కపూటలో ఆర్జించారు మత్స్యకారులు. కాగా, పండుగ పూట గంగమ్మ తల్లి ఇచ్చిన దీవెనకగా దీన్ని అభివర్ణిస్తున్నారు జాలర్లు.

పండుగ పూట జాలర్లకు చిక్కిన ఈ అరుదైన చేపలకు చాలా డిమాండ్ ఉ ంటుంది. ఆడ చేపలు కంటే మగ కచిడి చేపలు బంగారు వర్ణంలో మెరిసిపోతాయి. అందుకే వీటిని గోల్డెన్ ఫిష్ అంటారని మత్స్యకారులు చెబుతున్నారు. వలలో పడిన కచిడి చేపల్లో రెండు ఆడవి కాగా.. మరొకటి మగది. వేలానికి ముందు ఈ చేపల పొట్ట కోసి అవి ఆడవో, మగవో నిర్ధరించుకున్నారు మత్స్యకారులు. అనంతరం వేలం వేయగా.. ఈ కచిడి చేపలను దక్కించుకోవడానికి స్థానిక వ్యాపారులు పోటీ పడ్డారు. రెండు ఆడ చేపలకు రూ. 40 వేలకు పైగా ధర పలికింది. కాగా, మగ చేపకు ఒక్కదానికే రూ. 60 వేలకు పైగా రేటు పలకడం గమనార్హం. దీంతో జాలర్లకు దాదాపు రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చింది. నెలంతా కష్టపడి పని చేసినా.. ఇన్ని డబ్బులు వచ్చేవి కాదని మత్స్యకారులు అంటున్నారు.

అంత ధర ఎందుకు?

కచిడి చేపల శాస్త్రీయ నామం ప్రొటోనిబియా డయాకాన్తస్. రుచిగా ఉండే ఈ చేపల్లో ఔషధగుణాలు ఉంటాయి. ఔషధాల తయారీలో కచిడి చేప పిత్తాశయం, ఊపిరితిత్తులను వినియోగిస్తారు. అంతేకాకుండా కచిడి చేప నుంచి తీసే పదార్థాలతో.. ఆపరేషన్లు చేసిన తర్వాత కుట్లు వేయడానికి ఉపయోగించే దారాన్ని తయారు చేస్తారు. చేప పొట్టభాగం నుంచి తయారుచేసే ఈ దారం.. సమయం గడిచేకొద్దీ శరీరంలో కలిసిపోతుంది. అంతేకాకుండా ఖరీదైన వైన్ తయారీలో కూడా కచిడి చేపను ఉపయోగిస్తారని నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ కచిడి చేపలు ఓ చోట నిలకడగా ఉండవని.. సముద్రంలో ఒక చోట నుంచి మరో చోటుకు ప్రయాణిస్తూనే ఉంటాయని అంటున్నారు. అరుదుగా మాత్రమే ఇవి వలలకు చిక్కుతాయని అంటున్నారు. కాగా, ఈ చేప రెక్కలను మరికొన్ని పదార్థాల తయారీ ప్రాసెస్‌లో వినియోగిస్తారని కూడా జాలర్లు అంటున్నారు.

## ప్రైవేట్ బస్సుల్లో ఉల్లంఘనలపై స్పెషల్ డ్రైవ్

విజయవాడ (బస్‌స్టేషన్), జనవరి 15: సంక్రాంతి సందర్భంగా ప్రైవేట్ బస్సులపై ప్రజా రవాణా సంస్థ ప్రత్యేక దృష్టి పెట్టింది. ట్యాక్స్‌లు ఉల్లంఘన, అనుమతులు లేకపోవటంతో పాటు అధిక చార్జీలు వసూలు చేసిన కాంట్రాక్టు క్యారేజీ బస్సుల యజమానుల నుంచి రాబట్టిన కాంపౌండ్ ఫీజు వివరాలను బుధవారం ఆర్టీసీ ఉన్నతాధికారులు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈనెల 9 నుంచి 14వ తేదీ (బుధవారం) వరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఆ బస్సుల ఉల్లంఘనలకు సంబంధించి 850 కేసులు నమోదు చేసి రూ. 41,77,280 జరిమానా వసూలు చేశారు. అధిక చార్జీల విషయంలో 265 కేసులు నమోదు చేసి రూ. 26,25,250 ఫైన్ వేశారు. ఈ కేసులు అత్యధికంగా పశ్చిమ గోదావరి జిలా (59) నమోదయ్యాయి. పన్నులు, అనుమతులకు సంబంధించి 41 కేసులు పెట్టారు. చేశారు. కాం పౌండు ఫీజు కింద రూ. 3,79,300 వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు.



## రాష్ట్రవ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టు అమలు .. సీఎం చంద్రబాబు

**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 15,** సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకున్న సీఎం.. ఈ ఏడాదిలో రాష్ట్రవ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టును అమలు చేస్తామని ప్రకటించారు. గురువారం (జనవరి 15) నారావారిపల్లెలోని సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన.. ఈ మేరకు మీడియాకు వెల్లడించారు. పండుగ సందర్భంగా పెద్దలను స్మరించుకోవడం, ప్రకృతిని ఆరాధించడం మన సంస్కృతిలో భాగమని సీఎం చంద్రబాబు చెప్పారు. 2047లోగా స్వర్ణాంధ్ర సాధనకు కృషి చేస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ప్రజలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు ఉంటేనే.. సంపదకు విలువ ఉ ంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల సంపద పెంచేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం చంద్రబాబు చెప్పారు. అందుకే తాము పీ4కు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. దాదాపు 10 లక్షల మందిని ఈ విధానం కిందకు తీసుకొచ్చామన్నారు. కాగా, తిసుకునే ఆహారం, తాగునీరు, ఆలోచనల్లోనే.. ఆరోగ్యం ఉంటుందని తెలిపారు చంద్రబాబు. అందుకే ఈ ఏడాది రాష్ట్రమంతటా సంజీవని ప్రాజెక్టును అమలు చేసి.. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య రికార్డులు తయారు చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆరోగ్యంతో పాటు.. సోలార్ విద్యుత్‌ను మరింత ప్రోత్సహిస్తామని, అన్ని పంపుసెట్లకు 'కుసుం' పథకం కింద సోలార్ పరికరాలు అందిస్తామని తెలిపారు.

ఏంటీ సంజీవని ప్రాజెక్టు .. ?

రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్య బీమాను అందించడానికి ప్రభుత్వం సంజీవని ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తారు. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని అందరికీ ఆరోగ్య బీమా కల్పించేలా.. ఈ యూనివర్సల్ హెల్త్ పాలసీ రూపొందించారు. సంజీవని పథకం కింద ప్రతి



కుటుంబానికి ఏటా రూ. 25 లక్షల వరకూ ఉచిత వైద్యం అందిస్తారు. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు కింద ఉన్న ఆసుపత్రుల్లో ఫ్రీగా వైద్య సేవలు పొందొచ్చు. కాగా, దాదాపు 3,250 చికిత్సలు ఈ విధానంగా ద్వారా ఉచితంగా లభిస్తాయి. సంజీవని పథకం కింద ప్రజలకు రూ. 2.50 లక్షల వరకూ ఉచిత వైద్య సేవలు అందుతాయి. అందుకోసం ప్రజల తరుపున ప్రభుత్వం ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రీమియం చెల్లిస్తుంది. కాగా వైద్య చికిత్స ఖర్చు రూ. 2.5 లక్షలు దాటితే.. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు కింద రూ.25 లక్షల వరకూ ఉచితంగా వైద్యం అందిస్తారు. చాలా వరకు చికిత్సలకు అయ్యే ఖర్చు రెండున్నర లక్షల లోపే ఉ ండటంతో.. ప్రభుత్వం పథకాన్ని ఇలా రూపొందించినట్లు తెలుస్తోంది.

ఈ సంజీవని ప్రాజెక్టును మొదటగా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కుప్పంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టారు. అనంతరం అనంతరం ఇటీవల చిత్తూరు జిల్లాలో అమలు చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తాజాగా రాష్ట్రమంతటా ఈ అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## విజయవాడ బైపాస్ ఓపెన్, ట్రాఫిక్ కష్టాలు తీరినట్లే..!



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 15,** సంక్రాంతి పండుగ కానుకగా విజయవాడ వెస్ట్ బైపాస్ అందుబాటులోకి తీసుకువచ్చారు అధికారులు. మంగళగిరి మండలం కాజా నుంచి.. కృష్ణా జిల్లా పెదఅవుటుపల్లి వరకు నిర్మించిన ఈ బైపాస్‌ను.. అధికారులు ఒకవైపు అందుబాటులోకి తెచ్చారు. ఈ రహదారిపై వాహనాలను అనుమతించారు. జాతీయ రహదారుల ప్రాధికార సంస్త (ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులు పూజలు నిర్వహించి ఈ బైపాస్‌ను ప్రారంభించారు. మొదటగా ఎన్‌హెచ్‌ఏఐ అధికారుల వాహనాలు.. ఆ తర్వాత ఇతర వాహనాలను పంపించారు. కాగా, మార్చిలోపు మరో వైపు రహదారిని కూడా అందుబాటులోకి తీసుకొస్తామని అధికారులు వెల్లడించారు. విజయవాడ వెస్ట్ బైపాస్ ప్రారంభం కావడం వల్ల.. గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాలు నేరుగా గొల్లపూడి, చిన్నఅవుటపల్లి మీదుగా ఏలూరు వైపు వెళ్లడానికి వీలు అవుతుంది. ఈ తాత్కాలిక ఏర్పాటుతో, సంక్రాంతి సమయంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని అధికారులు భావిస్తున్నారు. కాగా, గుంటూరు నుంచి ఏలూరు వెళ్లే వాహనాలు ఇకపై విజయవాడ మీదుగా వెళ్లాల్సిన అవసరం ఉండదు. విజయవాడ పశ్చిమ బైపాస్‌లో.. గొల్లపూడి వైపు నుంచి వచ్చే వాహనాలకు మాత్రం ప్రస్తుతం కాజా వరకు వచ్చేందుకు అవకాశం లేదని అధికారులు చెప్పా. ఈ మార్గంలో కొన్ని చోట్ల పనులు జరుగుతున్నాయని చెప్పారు. పూర్తిస్థాయి బైపాస్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిన తర్వాత.. వెంకటపాలెం వద్ద టోల్ వసూలు చేస్తామని అధికారులు తెలిపారు. మరోవైపు, విజయవాడ పశ్చిమ బైపాస్‌లో గొల్లపూడి వైపు నుంచి వచ్చే వాహనాలను ఈ నెలాఖరు నాటికి హాయ్‌ల్యాండ్ రోడ్డు వరకు అనుమతించేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా బైపాస్‌లో రెండో వైపు కూడా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వెస్ట్ బైపాస్ నుంచి హాయ్‌ల్యాండ్ రోడ్‌లో దిగే వాహనాలు.. చెన్నై - కోల్‌కతా హైవే సర్వీస్ రోడ్డులోకి వెళ్తాయి. ఇలా చేయడం వల్ల వాహనదారులు మరింత సులభంగా తమ గమ్యస్థానాలకు చేరుకుంటారు.

విజయవాడ పశ్చిమ బైపాస్‌లో భాగంగా కాజ నుంచి గొల్లపూడి వరకు 17.88 కిలోమీటర్ల రహదారిని నిర్మిస్తున్నారన్న సంగతి తెలిసిందే. అంతేకాకుండా గొల్లపూడి నుంచి చిన్నఅవుటపల్లి వరకు 30 కిలోమీటర్ల ఆరు వరుసల రహదారిని కూడా నిర్మిస్తున్నారు. గొల్లపూడి నుంచి చిన్నఅవుటపల్లి మధ్య రోడ్డు నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. గతేడాది నవంబర్ నుంచే ఈ మార్గంలో వాహనాలు రాకపోకలు సాగించేందుకు అధికారులు అనుమతి ఇచ్చారు. తాజాగా కాజ నుంచి గొల్లపూడి మధ్య కూడా ఒకవైపు వాహనాల రాకపోకలకు అధికారులు అనుమతి ఇచ్చారు.

## ఈ ఏడాది ఇదే అతిపెద్ద పందెం..కోడి పందెంలో కోటిన్నరకు పైగా గెలిచాడు

**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 15,** సంక్రాంతి పండుగకు ఆకాశమంత ఉత్సాహాన్ని ఇచ్చేవి కోడి పందేలు. ఇవి లేకుంటే అసలు పండుగ సందడే ఉండదన్న రీతిలో ఈ కోడి పందేలు జరుగుతాయి. ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో కోడి పందేలు జోరుగా సాగుతాయి. బరుల వద్ద పందెం రాయుళు ,, వీక్షకులతో గత కొద్ది రోజులుగా కోలాహలం నెలకొంది. పండుగ వేళ.. తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, పోలవరం, కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల్లో బరుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పశ్చిమ గోదావరి జిల్లాలో గురువారం (జనవరి 15) ఓ బరిలో జరిగిన కోడి పందెంలో.. ఓ వ్యక్తి జాక్ పాట్ కొట్టేశాడు. పందెం గెలిచి ఏకంగా కోటిన్నరకు పైగా సొంతం చేసుకున్నాడు. సంక్రాంతి సందర్భంగా తాడేపల్లిగూడెంలో కోడి పందేలు జోరుగా సాగాయి. రెండో రోజూ కూడా రూ. కోట్లలో డబ్బులు చేతులు మారాయి. ఈ క్రమంలో పైబోయిన వెంకటరామయ్య బరిలో.. గుడివాడ ప్రభాకర్, రాజమండ్రి రమేష్ కోళ్ల మధ్య భారీ పందెం జరిగింది. హోరాహోరీగా సాగిన ఈ పందెంలో రాజమండ్రి రమేష్ గెలుపొందాడు. దీంతో అతడు రూ. 1.53 కోట్లు బహుమతి సొంతం చేసుకున్నాడు. అయితే ఈ ఏడాది సంక్రాంతి సందర్భంగా జరిగిన కోడి పందేల్లో పశ్చిమ గోదావరి జిల్లాలో ఇదే అతిపెద్ద పందెం అని స్థానికులు అంటున్నారు. కాగా, గోదావరి జిల్లాలతో పాటు పలు ప్రాంతాల్లో కోడిపందేలు జోరుగా సాగుతున్నాయి. పురుషులతో పాటు మహిళలు కూడా ఈ పందేల్లో ఉ త్సాహంగా పాల్గొంటారు. వీటిని తిలకించేందుకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున వస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈసారి కోడి పందేలను కొన్ని చోట్ల వినూత్నంగా నిర్వహిస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా తాళ్లపూడి మండలంలో కోడి పందేలను జూదంలా కాకుండా.. టోర్నమెంట్ లాగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు. కోడి పందేల్లో బెట్టింగ్‌లు వేయకుండా.. గెలిచిన వారికి ఖరీదైన బహుమతులు ఇస్తున్నారు. సంక్రాంతి మూడు రోజుల పాటు కోడి పందాలు నిర్వహిస్తుండగా.. చివరి రోజు విజయం సాధించిన వారికి మహీంద్రా థార్ వాహనం బహుమతిగా ఇవ్వనున్నట్లు పిఠాపురంలో ఇవ్వనున్నారు. కాగా, రెండో రోజు విజేతకు రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ ఇచ్చేందుకు నిర్వాహకులు నిర్ణయించారు. కోడి పందాలను జూదంలా కాకుండా ఒక టోర్నీగా నిర్వహించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. కోడి పందేలు ఇలా జరిగే.. ఎవరూ ఆర్థికంగా నష్టపోకుండా ఉంటారని చెబుతున్నారు.

# థాక్రే బ్రదర్స్‌కు నిరాశే.. ముంబై మేయర్ పీఠం బీజేపీదే




**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 15,** ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ఎన్నికలకు సంబంధించి వెలువడిన ఎగ్జిట్ పోల్స్ అంచనాలు మహారాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తున్నాయి. ఆసియాలోనే అత్యంత ధనిక మున్సిపల్ బాడీ అయిన బీఎంసీపై ఈసారి బీజేపీ–శివసేన (ఏకనాథ్ షిండే వర్గం) కూటమి జెండా పాతనుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేస్తున్నాయి.
బీఎంసీ పరిధిలో మొత్తం 227 స్థానాలు ఉండగా.. అందులో బీజేపీ, షిండే శివసేన నేతృత్వంలోని మహాయుతి కూటమి 131 నుంచి 151 సీట్లు సాధిస్తుందని అంచనా వేసింది. అదే సమయంలో జేవీసీ 138 స్థానాలు వస్తాయని పేర్కొంది. సకల్ పోల్ సంస్థ మహాయుతి కూటమికి 119 సీట్లు వస్తాయని తెలిపింది. ఇక ఉద్ధవ్ థాక్రే నేతృత్వంలోని శివసేన యూబీటీ, రాజ్ థాక్రే నేతృత్వంలోని ఎంఎన్ఎస్ కూటమికి 58 నుంచి 68 స్థానాలు మాత్రమే వస్తాయని యాక్సిస్ మై ఇండియా సంస్థ అంచనా వేసింది. 59 సీట్లు వస్తాయని జేవీసీ తెలిపింది. సకల్ పోల్ మాత్రం 75 స్థానాలు వస్తాయని పేర్కొంది.
ఇక ఈ బీఎంసీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీకి 12 నుంచి 16 స్థానాలు వస్తాయని యాక్సిస్ మై ఇండియా తెలిపింది. 23 సీట్లు వస్తాయని జేవీసీ అంచనా వేసింది. 20 స్థానాల్లో హస్తం పార్టీది విజయం అని సకల్ పోల్ అంచనా వేసింది.

సర్వే సంస్థ బీజేపీ ం షిండే సేన ఉద్ధవ్ సేన ం రాజ్ థాకరే కాంగ్రెస్ ఇతరులు
యాక్సిస్ మై ఇండియా 131-151 సీట్లు 58-68 సీట్లు 12-16 సీట్లు 6-12 సీట్లు
జేవీసీ 138 సీట్లు 59 సీట్లు 23 సీట్లు 7 సీట్లు
సకల్ పోల్ 119 సీట్లు 75 సీట్లు 20 సీట్లు 13 సీట్లు

మహారాష్ట్ర రాజకీయాల్లో దాదాపు 20 ఏళ్ల తర్వాత ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే కలిసి పోటీ చేసినప్పటికీ.. ముంబై ఓటర్లను వారు పెద్దగా ఆకట్టుకోలేకపోయారని సర్వేలు చెబుతున్నాయి. థాక్రే సోదరులకు మరాఠీ, ముస్లిం ఓటర్ల మద్దతు లభించినప్పటికీ.. ఉత్తర భారతీయులు, దక్షిణాది ఓటర్లు ఏకపక్షంగా బీజేపీ వైపు మొగ్గు చూపినట్లు అంచనా వేశాయి. గత అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే యువ ఓటర్లు, మహిళా ఓటర్లు బీజేపీ–షిండే కూటమికే ప్రాధాన్యత ఇచ్చారని ఎగ్జిట్ పోల్స్ పేర్కొన్నాయి. గురువారం జరిగిన బీఎంసీ ఎన్నికల్లో సుమారు 54 శాతం ఓటింగ్ నమోదైంది.
1985 నుంచి దాదాపుగా ముంబై బీఎంసీపై ఉమ్మడి శివసేన పార్టీ పట్టు ఉంది. ఒకవేళ ఈ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు నిజమైతే.. సుమారు 40 ఏళ్ల తర్వాత థాక్రే కుటుంబం ముంబై కార్పొరేషన్‌పై పట్టు కోల్పోయినట్లు అవుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అసలైన శివసేన వారసులం తామే అని ఒకవైపు ఉద్ధవ్ థాక్రే శివసేన.. మరోవైపు.. షిండే శివసేన పార్టీలు హోరాహోరీగా పోరాటం చేస్తుండగా.. ఈ ఎన్నికల్లో వచ్చే విజయం.. వారి సత్తాను నిరూపించుకోవడానికి పెద్ద అవకాశంగా మారుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.

# ఇకపై హరిజన్, గిరిజన్ పదాలు వాడడానికి వీల్లేదు,,,,

**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 15,** హర్యానా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విభాగాలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలకు అత్యంత కీలకమైన ఆదేశాలను జారీ చేసింది. ఇకపై అధికారిక పత్రాల్లో, ఉత్తరప్రత్యుత్తరాల్లో, రికార్డుల్లో 'హరిజన్ణ, 'గిరిజన్ణ అనే పదాలను ఎట్టిపరిస్థితుల్లోనూ వాడకూడదని స్పష్టం చేసింది. ఈ మేరకు హర్యానా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం మంగళవారం అధికారిక ఉత్తర్వులను వెలువరించింది.
రాజ్యాంగబద్ధతకే పెద్దపీట..
భారత రాజ్యాంగంలో ఎక్కడా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు సంబంధించి 'హరిజన్ణ లేదా 'గిరిజన్ణ అనే పదాల ప్రస్తావన లేదని ప్రభుత్వం ఈ సందర్భంగా గుర్తు చేసింది. కేంద్ర ప్రభుత్వం గతంలోనే ఈ పదాల వాడకాన్ని నిలిపివేయాలని స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చినప్పటికీ.. కొన్ని విభాగాలు ఇంకా వీటిని ఉపయోగిస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు, బోర్డులు, కార్పొరేషన్లు, యూనివర్సిటీ రిజిస్ట్రార్లు, డివిజనల్ కమిషనర్లకు గట్టి హెచ్చరికలు జారీ చేసింది.
మహాత్మా గాంధీ షెడ్యూల్డ్ కులాల వారిని 'హరిజనులు' (భగవంతుని బిడ్డలు) అని సంబోధించేవారు. అయితే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఈ పదాన్ని వ్యతిరేకించారు. ఆయన ఈ వర్గాలను దళితులు అని పిలవడానికే మొగ్గు చూపేవారు. సామాజికంగా కొన్ని పదాలు గౌరవప్రదంగా అనిపించినా.. రాజ్యాంగబద్ధంగా గుర్తించిన పదాలనే ప్రభుత్వ రికార్డుల్లో వాడటం సరైనదని



కేంద్ర ప్రభుత్వం, సుప్రీం కోర్టు గతంలోనే అభిప్రాయం వ్యక్తం చేశాయి. ఈక్రమంలోనే గెజిట్ నోటిఫికేషన్లు, సర్టిఫికేట్లు, ఇతర ప్రభుత్వ దస్త్రాల్లో ఈ పదాలను తక్షణమే నిలిపివేయాలి హర్యాన సర్కారు అధికారులకు సూచించింది. గతంలో ఇచ్చిన సూచనలను కొన్ని విభాగాలు తుంగలో తొక్కడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఇకపై పూర్తి స్థాయిలో కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని ఆదేశించింది. ముఖ్యంగా ప్రభుత్వ శాఖలతో పాటు రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలు, పబ్లిక్ సెక్టార్ సంస్థలు కూడా ఈ నిబంధనను ఖచ్చితంగా పాటించాలని తెలిపింది.

# కాయ్ రాజా కాయ్.. పంజా విసురుతున్న పుంజులు..



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 15,** తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సంక్రాంతి సందడి మామూలుగా లేదు. ఏపీలో కోడిపందేలు హోరెత్తిస్తున్నాయి. పందెం రాయుళ్లు, వీక్షకులతో బరుల దగ్గర కోలాహలం నెలకొంది. మరీ ముఖ్యంగా తూర్పు గోదావరి, అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, పోలవరం, కృష్ణా జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో కాక్ ఫైట్ కాకపుట్టిస్తోంది. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా కోడి పందేలు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ సారి కోడి పందేల్లో గిఫ్టులు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాయి. కోడి పందేల్లో గెలిచినవారికి ఖరీదైన బైకులు, కార్లు బహుమతులుగా ఇస్తుండడం హాట్‌టాపిక్‌గా మారుతోంది. ఇదే ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో జాతరను తలపిస్తున్నాయి కోడి పందాలు.
హైటెక్ పద్ధతిలో కార్పొరేట్ ఈవెంట్‌ను తలపించేలా కోడి పందాలు నిర్వహిస్తున్నారు. స్టేడియం తరహాలో పందెం గ్యాలరీలు నిర్మించారు. వేలాది మందితో బరులు కిక్కిరిసిపోతున్నాయి. కోడి పందాల కోసం లైవ్ స్ట్రీమింగ్, రివ్యూ కోసం స్క్రీన్లు కూడా ఉన్నాయి. అంతేకాదూ క్రౌడ్ కంట్రోల్ కోసం బౌన్సర్లను కూడా ఏర్పాటు చేశారు.
కో.. అంటే కోడి పందేలు.. కోడి పందేలంటే కోట్లు.. సంక్రాంతి కోడి పందేల్లో వందల కోట్లు చేతులు మారుతున్నాయి. నిన్న, ఇవాళ కలిపి వెయ్యి కోట్ల రూపాయలకు పైగా చేతులు మారినట్లు తెలుస్తోంది. మరోవైపు.. కోడి పందేల బరుల దగ్గర మద్యం పరవళ్లు, మాంసాహార విందులు కొనసాగుతున్నాయి.
హైలెట్ గా నిలిచిన రూ.1.53 కోట్ల కోడి పందెం
ఈ పందాల్లో పశ్చిమగోదావరి తాడేపల్లిగూడెం హైలెట్ గా నిలిచింది. భారీ కోడి పందెం ఏపీ అంతటా చర్చనీయాంశంగా మారింది. పైబోయిన వెంకటరామయ్య బరిలో రూ.1.53 కోట్ల కోడి పందెం నిర్వహించారు. గుడివాడ ప్రభాకర్, రాజమండ్రి రమేష్ మధ్య పందెం జరగింది.. ఈ పందెంలో రాజమండ్రి రమేష్ కోడి గెలిచింది. ఈ పందెం చూసేందుకు చాలా మంది పోటీ పడ్డారు. కోడి పందాలే కాదూ ఎడ్ల పందాలు, హార్స్ రైడింగులూ జోరుగానే సాగుతున్నాయి. బాపట్ల జిల్లా పర్చూరు మండలం అన్నంబొట్లవారిపాలెంలో 38వ జాతీయస్థాయి బండ లాగుడు ఎడ్ల పోటీలు నిర్వహించగా ఈ పోటీలను సినీ ఫైట్ మాస్టర్స్ రామ్, లక్ష్మణ్ ఆసక్తిగా తిలకించారు. అనకాపల్లి జిల్లా ఉమ్మలాడలో గుర్రాల పోటీలు ఉత్సాహంగా సాగాయి.

# పండగ వేళ అదిరిపోయే గుడ్ న్యూస్ చెప్పిన ప్రభుత్వం

**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 15,** సంక్రాంతి పండగ రోజు రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు చంద్రాబాబు సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న డీఏ, తో పాటు కాంట్రాక్ట్ బిల్లులను క్లియర్ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఏకంగా రూ.2,600 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ డబ్బుతో ఉద్యోగుల డీఏ, డీఆర్ బకాయిల చెల్లించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. దాదాపు ఆరేళ్ల తర్వాత సుమారు 60 ఈ పెండింగ్ బకాయిలు రిలీజ్ అయ్యాయి. తాజా ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5.7 లక్షల మంది ఉద్యోగుల్లో ఒక్కొక్కరి ఖాతాల్లో సుమారు రూ.30 నుంచి రూ.60 వేల వరకు జమ నిధులు కానున్నాయి. లబ్దిదారుల్లో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, పోలీసు సిబ్బంది సహా కొందరు కాంట్రాక్టర్లు కూడా ఉన్నారు. ఎవరికి ఎంతెంతం ఇక తాజాగా ప్రభుత్వం విడుదల చేసి మొత్తం రూ.2,600 కోట్లలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రావాల్సి డీఏ, డీఆర్ కోసం రూ.1,100 కోట్లు విడుదల చేయగా.. పోలీసు సిబ్బందికి రావాల్సిన సరెండర్ లీవ్ బకాయిల నిమిత్తం రూ. 110 కోట్లు కేటాయించారు. దీంతో పాటు ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్స్ (జూయా), నాబార్డ్, చేపట్టిన పనుల కోసం రూ.1,243 కోట్లు విడుదల చేసింది. ఇక పండగ పూట నిధులు జమకావడంతో ప్రభుత్వ ఉద్యోగులు, పోలీస్ యంత్రాంగం, కాంట్రాక్టర్లు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు చెబుతున్నారు.

# లిన్'తో మద్యం అక్రమాలకు చెక్

## స్టేట్‌కు, బ్రాండ్‌కు ప్రత్యేక కోడ్
## 20కు పైగా అంకెలతో లిన్
## సీసా లేబుల్‌పైనే నంబరు ముద్రణ
## అది చించేస్తే బ్రాండ్ పేరూ పోతుంది
## బెల్టులు, నకిలీల అడ్డుకట్టకు ఎక్సైజ్ గట్టి చర్యలు

మద్యం అక్రమాల అడ్డుకట్టకు ఎక్సైజ్ శాఖ గట్టి చర్యలు చేపట్టింది. లిక్కర్ ఐడెంటిఫికేషన్ నంబరు(లిన్)ను అమల్లోకి తీసుకొస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకోసం లిక్కర్, బీరు, వైన్ రూల్స్‌కు సవరణలు చేసింది. లిన్‌తో బెల్టులు, నకిలీ మద్యానికి చెక్ పెట్టొచ్చని ఎక్సైజ్ వర్గాలు చెబుతున్నాయి. లిన్‌లో ప్రత్యేక గుర్తింపు నంబరు ఉంటుంది. ఇది ప్రతి సీసాకూ మారిపోతుంది. ఏపీకి ఒక కోడ్, బ్రాండ్‌కు ఒక కోడ్ ఇచ్చి ఆ తర్వాత బ్యాచ్ నంబరు, లైన్ నంబరు, సంవత్సరంతో కలిపి తేదీ, గంటలు, నిమిషాలు, సెకన్లు, మిల్లీ సెకన్లతో సహా ఒక పెద్ద నంబరును సీసాపై ముద్రిస్తారు. లిన్ నంబరు 20 కంటే ఎక్కువ అంకెలతో ఉంటుంది. రాష్ట్రంలో సుమారు 240 మద్యం బ్రాండ్లు ఉన్నాయి. ప్రతి బ్రాండ్‌కు ప్రత్యేక కోడ్ ఉంటుంది. ప్రస్తుత విధానంలో ఒక బ్యాచ్‌కు ఒక నంబరు ముద్రిస్తున్నారు. ఒక బ్యాచ్‌లో వేల సంఖ్యలో సీసాలు ఉత్పత్తి అవుతాయి. లిన్‌తో ప్రతి సీసాకు ప్రత్యేకంగా నంబరు వస్తుంది. అయితే దానిని లేబుల్‌పై ముద్రించడమే కీలకం.
హీల్ కోడ్‌లు చించేస్తున్నారు
మద్యాన్ని బెల్టు షాపుల్లో పెట్టి అమ్మేవారు మొట్టమొదట సీసా మూతలపై ఉండే హీల్ కోడ్‌లను చించేస్తారు. హీల్ కోడ్‌పై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే వివరాలు తెలిసిపోతాయి. అక్రమంగా మద్యం అమ్మేవారు హీల్ కోడ్‌లు తొలగిస్తే.. ఎక్సైజ్ దాడుల్లో సీసా పట్టుబడినా కచ్చితంగా ఎక్కడినుంచి వచ్చిందనే సమాచారం ఉండదు.
లిన్‌లో ఏం చేస్తారు?
లిన్‌ను బ్రాండ్ పేరు ఉండే లేబుల్‌పైనే ముద్రిస్తారు. లిన్‌లో సీసాకు సంబంధించిన మొత్తం సమాచారం ఉంటుంది. ప్రతి సీసాకూ లిన్ మారిపోతుంది. బెల్టులు నడిపేవారు అది చించివేస్తే బ్రాండ్ పేరు కూడా పోతుంది. అప్పుడు వినియోగదారులు ఆ సీసాలను కొనేందుకు ఆసక్తి చూపరు. అలాగే మూతపై ఉండే హీల్ కోడ్‌ను, సీసాపై ఉండే బార్ కోడ్‌ను లింక్ చేస్తారు. దీనివల్ల హీల్ కోడ్ పోయినా బార్‌కోడ్‌లో దొరికిపోతారని ఎక్సైజ్‌వర్గాలు చెబుతున్నాయి. లిన్ వల్ల బెల్టులతో పాటు నకిలీ మద్యానికీ చాలావరకు అడ్డుకట్ట పడుతుంద ంటున్నాయి. నకిలీ మద్యం ఉత్పత్తి చేసేవారు నకిలీ హీల్ కోడ్‌లు, లేబుళ్లు కూడా తయారుచేసే అవకాశం ఉంది. లిన్ నంబరు వస్తే ప్రతి బ్రాండ్‌కు ప్రత్యేకమైన కోడ్, ఎక్కువ అంకెలు ఉండటం వల్ల నకిలీ తయారు అసాధ్యం అంటున్నారు.

# ఘంటసాల పోలీస్ స్టేషన్‌పై యువకుల దౌర్జన్యం

ఘంటసాల, జనవరి 15 : కర్రీ పాయింట్ దగ్గర మొదలైన గొడవ పోలీస్ స్టేషన్‌పై దౌర్జన్యం చేసేవరకూ వెళ్లింది. కృష్ణా జిల్లా, ఘంటసాలలోని అంబేడ్కర్ నగర్‌కు చెందిన ఏడుగురు యువకులు స్థానిక ఎస్ఐతో పాటు స్టేషన్ సిబ్బందిపై భౌతిక దాడి చేశారు. స్థానికుల కథనం మేరకు, సత్రవ సెంటరు సమీపంలోని వేములపల్లి రాధాకృష్ణ షాపింగ్ ప్రాంగణంలో షేక్ మాలింబి కర్రీ పాయింట్ నడుపుతోంది. అంబేడ్కర్ నగర్‌కు చెందిన కాళింగి సాయికృష్ణ, దగాని వంశీ అనే యువకులు బుధవారం మధ్యాహ్నం సమయంలో కూరలు కొనే విషయంలో ఆమెతో గొడవపడ్డారు. ఇది గమనించిన షాపు యజమాని రాధాకృష్ణ యువకులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అయితే ఈ సమయంలో ఆ యువకులు నెట్టివేయటంతో రాధాకృష్ణ ఎడమ కాలికి గాయమైంది. ఈ గలాటా సమాచారం తెలియడంతో ఎస్ఐ ప్రతాపరెడ్డి వెంటనే కానిస్టేబుల్ జోగయ్య, హోంగార్డు శ్రీనివాసులను ఘటనా స్థలానికి పంపారు. వివరాలు తెలుసుకునే సమయంలో పోలీస్ సిబ్బందిపై కూడా యువకులు దౌర్జన్యానికి దిగారు. అంతేగాక షాపింగ్ ప్రాంగణమంతా అల్లకల్లోలం చేశారు. ఘంటసాల పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లే సమయంలో ఆ యువకులు తమ స్నేహితులకు సమాచారం ఇచ్చారు. స్టేషన్‌కు వెళ్లే సమయానికి సాయికృష్ణ, వంశీల స్నేహితులు మరో ఐదుగురు స్టేషన్ వద్దకు వచ్చారు. వీరంతా కలిసి స్టేషన్ వద్ద హంగామా సృష్టించారు. వాళ్లని సముదాయించడానికి వచ్చిన ఎస్ఐ, పోలీస్ సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషించారు. తర్వాత ఎస్, సిబ్బందిపై భౌతిక దాడి చేశారు. ఈ గొడవ అంతా సీసీ కెమెరాలో రికార్డు అయినట్లు సమాచారం. స్టేషన్‌పై దౌర్జన్యానికి దిగిన ఏడుగురిలో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకోగా, ముగ్గురు మాత్రం పరారయ్యారు. పరారైన వారిలో గొడవకు కారణమైన సాయికృష్ణ, వంశీ ఉన్నట్లు తెలుస్తోంది. వారి కోసం గాలింపు చేపట్టారు. ఈ దాడి విషయం తెలుసుకున్న అవనిగడ్డ డీఎస్పీ తాళ్లూరి శ్రీవిద్య, చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు ఘంటసాల వచ్చి వివరాలు సేకరించారు.



# సంస్కృతి, సంప్రదాయాల సమ్మిళితం సంక్రాంతి



అమరావతి, న్యూఢిల్లీ, జనవరి 15 మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ శుభాకాంక్షలతో లోక్‌భవన్ అధికారులు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 'సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాల్లో ఒక ముఖ్యమైన భాగం. ఉత్సాహభరితమైన సంక్రాంతి వేడుకలు మన యుగాల నాటి సంప్రదాయాలు, సమాజంలోని అన్ని వర్గాలను కలిపి ఉంచే వైభవమైన గతం యొక్క జ్ఞాపకాలను వెలికితీస్తాయి. ఈ శుభ సందర్భం మనందరిలో ప్రేమ, అప్యాయతలను, స్నేహ, సోదర భావాలను పెంపొందిస్తుంది' అని గవర్నర్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఓ ప్రకటన చేస్తూ... 'విశిష్టమైన ఈ సంక్రాంతి పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. పాడిపంటలతో పల్లె సీమలు మరింత కళకళలాడాలి. ఆధునికతను సంతరించుకున్నప్పటికీ, మన సంప్రదాయాలను మరచిపోకుండా పాటించాలి. రైతన్నలు ఆనందంగా ఉండాలని, కష్టజీవులు శ్రమకు తగిన ఫలితం పొందాలని కోరుకుంటున్నా. అందుకు అనువైన పథకాలతో ప్రభుత్వం మరింత బాధ్యతతో వ్యవహరిస్తుందని హామీ ఇస్తున్నా' అని పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓ ప్రకటన చేస్తూ... 'సంక్రాంతి అనగానే భోగి మంటలు, గంగిరెద్దుల, రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, సంప్రదాయ పందాలు, కొత్త దుస్తులు, పిండి వంటలు. రెండు తెలుగు రాష్ట్రాల్లో పల్లెలు పండుగ శోభతో కళకళలాడుతున్నాయి. కూటమి ప్రభుత్వం రాకతో ఏపీ అంతటా ప్రశాంతత వెల్లివిరుస్తోంది. ఈ సంక్రాంతి తెలుగు వారందరికీ సర్వైశ్వర్యం, సమృద్ధి, శుభ మంగళాలను ప్రసాదించాలని ఆ సర్వేశ్వరుడ్ని వేడుకుంటున్నా' అని పేర్కొన్నారు. తిరుమల శ్రీవారి ఆలయం ముందు భోగి సంబరాలు సంక్రాంతి పండుగ సందర్భంగా భోగి మంటల వెలుగుల్లో తిరుమల శ్రీవారి ఆలయం ప్రత్యేక కళను సంతరించుకుంది. శ్రీవారి ఆలయ మహద్వారం వద్ద వేకువజామున టీటీడీ అధికారులు, సిబ్బంది సంప్రదాయంగా భోగి వేశారు. ఈక్రమంలో శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులు కూడా భోగి సంబరాల్లో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.



## బరుల వద్దకు తరలొచ్చిన 'తెలంగాణ'

ఇంటర్నెట్ డెస్క్: ఏలూరు జిల్లా నూజివీడు రూరల్ మండలం మీర్జాపురంలో పదెకరాల బరిలో ఏర్పాటు చేసిన కోడి పందేలను తిలకించడానికి తెలంగాణ నుంచి పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు కార్లలో తరలివచ్చారు. వీరిలో తెలంగాణ ఇరిగేషన్ బోర్డు చైర్మన్ మువ్వ విజయ్‌బాబు, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య(ఇల్లెందు), జారే ఆదినారాయణ(అశ్వారావుపేట ) తదితరులు ఉన్నారు. తొలిరోజు కోడి పందేలను తిలకించేందుకు 35 ఎంఎం ఎల్‌ఈడీ స్క్రీన్లు రెండు ఏర్పాటు చేశారు. బౌన్సర్లను నియమించారు. ఆరు టెంట్లు వేసి పేకాట శిబిరాలు నిర్వహించారు. నూజివీడులో నిర్వహించిన కోడి పందేల్లో సుమారు రూ.7 కోట్లు చేతులు మారినట్టు అంచనా. అలాగే, ఇక్కడ పేకాటల రూపంలో రూ.3 కోట్లకు పైనే చేతులు మారాయి. బారికేడ్లు, వీఐపీ గ్యాలరీలు, ఫ్లడ్‌లైట్లు, మైక్ అనౌన్స్‌మెంట్లు, స్టేజీలు తదితర సౌకర్యాలను కల్పించారు.'కృష్ణా'లో పండగ కేక..

సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో తొలిరోజున రూ.150 కోట్ల వరకు బెట్టింగ్‌లు జరిగినట్టు అంచనా. బుధవారం ఉదయం 7గంటల నుంచే పందేలు ప్రారంభమయ్యాయి. జగ్గయ్యపేట నుంచి మచిలీపట్నం వరకు బరులన్నీ జనంతో నిండిపోయాయి. కోడి పందేల శిబిరాల్లోనే పేకాట, గుండాట నిర్వహించారు. జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు నియోజకవర్గాల్లో బరుల వద్ద తెలంగాణ వాసులు ఎక్కువగా కనిపించారు. విజయవాడ రూరల్ మండలం నుంచి మచిలీపట్నం, గుడివాడ, గన్నవరం నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన బరుల వద్దకు మహిళలు, ఎన్‌ఆర్‌ఐలు ఎక్కువగా హాజరయ్యారు. పలు బరుల వద్ద మహిళల సైతం పందేలు కట్టారు.

# నెల సంపాదన ఒక్కరోజులో..జాలర్లకు చిక్కిన అరుదైన చేప

**క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 15**సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులకు సంక్రాంతి పండగ రోజు జాక్‌పాట్ తలిగింది. వలకు అరుదైన చేపలు చిక్కడంతో వారి పంట పండింది. అనకాపల్లి జిల్లాలోని ఓ తీరప్రాంత గ్రామంలోని మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లారు. చేపల కోసం వల విసరగా.. అందులో మూడు అరుదైన కచిడి చేపలు చిక్కాయి. అనంతరం వాటిని స్థానికంగా వేలం వేశారు. వీటిని కొనుగోలు చేయడానికి స్థానిక వ్యాపారులు పోటీపడ్డారు. వేలంలో మూడు చేపలకు కలిసి రూ. లక్షకు పైగా ధర పలికింది. దీంతో నెల రోజుల పాటు కష్టపడి సంపాదించే డబ్బులను ఒక్కపూటలో ఆర్జించారు మత్స్యకారులు. కాగా, పండుగ పూట గంగమ్మ తల్లి ఇచ్చిన దీవెనకగా దీన్ని అభివర్ణిస్తున్నారు జాలర్లు.

పండుగ పూట జాలర్లకు చిక్కిన ఈ అరుదైన చేపలకు చాలా డిమాండ్ ఉ ంటుంది. ఆడ చేపలు కంటే మగ కచిడి చేపలు బంగారు వర్ణంలో మెరిసిపోతాయి. అందుకే వీటిని గోల్డెన్ ఫిష్ అంటారని మత్స్యకారులు చెబుతున్నారు. వలలో పడిన కచిడి చేపల్లో రెండు ఆడవి కాగా.. మరొకటి మగది. వేలానికి ముందు ఈ చేపల పొట్ట కోసి అవి ఆడవో, మగవో నిర్ధరించుకున్నారు మత్స్యకారులు. అనంతరం వేలం వేయగా.. ఈ కచిడి చేపలను దక్కించుకోవడానికి స్థానిక వ్యాపారులు పోటీ పడ్డారు. రెండు ఆడ చేపలకు రూ. 40 వేలకు పైగా ధర పలికింది. కాగా, మగ చేపకు ఒక్కదానికే రూ. 60 వేలకు పైగా రేటు పలకడం గమనార్హం. దీంతో జాలర్లకు దాదాపు రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చింది. నెలంతా కష్టపడి పని చేసినా.. ఇన్ని డబ్బులు వచ్చేవి కాదని మత్స్యకారులు అంటున్నారు.

అంత ధర ఎందుకు?

కచిడి చేపల శాస్త్రీయ నామం ప్రొటోనిబియా డయాకాన్తస్. రుచిగా ఉండే ఈ



చేపల్లో ఔషధగుణాలు ఉంటాయి. ఔషధాల తయారీలో కచిడి చేప పిత్తాశయం, ఊపిరితిత్తులను వినియోగిస్తారు. అంతేకాకుండా కచిడి చేప నుంచి తీసే పదార్థాలతో.. ఆపరేషన్ల చేసిన తర్వాత కుట్లు వేయడానికి ఉపయోగించే దారాన్ని తయారు చేస్తారు. చేప పొట్టభాగం నుంచి తయారుచేసే ఈ దారం.. సమయం గడిచేకొద్దీ శరీరంలో కలిసిపోతుంది. అంతేకాకుండా ఖరీదైన వైన్ తయారీలో కూడా కచిడి చేపను ఉపయోగిస్తారని నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ కచిడి చేపలు ఓ చోట నిలకడగా ఉండవని.. సముద్రంలో ఒక చోట నుంచి మరో చోటుకు ప్రయాణిస్తూనే ఉంటాయని అంటున్నారు. అరుదుగా మాత్రమే ఇవి వలలకు చిక్కుతాయని అంటున్నారు. కాగా, ఈ చేప రెక్కలను మరికొన్ని పదార్థాల తయారీ ప్రాసెస్‌లో వినియోగిస్తారని కూడా జాలర్లు అంటున్నారు.

## నారావారిపల్లెకు పండుగ కళ.. అర్జీలు స్వీకరించిన మంత్రి లోకేశ్



తిరుపతి, జనవరి 15 తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలో సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలసి బుధవారం భోగి సంబరాలు నిర్వహించారు. తెల్లవారుజామునే భోగి మంటలు వెలిగించి వేడుకలో పాల్గొన్నారు. హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల ప్రదర్శనలను సతీమణి భువనేశ్వరితో కలసి తిలకించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు నారావారిపల్లెకు చేరుకుని సీఎంకు భోగి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ ప్రాంతాలనుంచి పెద్దఎత్తున వచ్చిన ప్రజల నుంచి మంత్రి లోకేశ్ ఫిర్యాదులు స్వీకరించారు. తిరుపతిలోని శెట్టిపల్లె భూ సమస్యకు పరిష్కారం చూపినప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపేందుకు బాధితులు నారావారిపల్లెకు చేరుకున్నారు. 'థ్యాంక్యూ సీఎం సార్' అంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. సాయంత్రం 5గంటలు దాటినా సీఎం నివాసం వద్దకు పెద్దఎత్తున వస్తున్న ప్రజలను గురువారం రావాలని అధికారులు పంపేశారు. కాగా, సంక్రాంతి సందర్భంగా గురువారం చంద్రబాబుతో పాటు కుటుంబసభ్యులు నాగాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం తన తల్లిదండ్రులు నారా ఖర్జురపు నాయుడు, అమ్మణమ్మల సమాధుల వద్ద చంద్రబాబు నివాళులు అర్పించి, స్థానిక కార్యక్రమాల్లో పాల్గొని తిరుగుప్రయాణం కానున్నారు.

# దిగి వచ్చిన కోడి గుడ్డు ధర.. మళ్లీ పాత ధరలు



**క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 15** గత కొన్ని రోజులుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో చికెన్, కోడిగుడ్ల ధరలు భారీగా పెరిగాయి. గతంలో ఎన్నడూ లేనంతగా కోడిగుడ్డు ధర కొండెక్కింది. ఒక్కో గుడ్డు ధర రూ. 8కి చేరింది. దీంతో చికెన్, గుడ్లు తినాలంటేనే జనాలు భయపడే పరిస్థితి వచ్చింది. ఈ క్రమంలో సంక్రాంతి వేళ కోడిగుడ్ల ధర ఒక్కసారిగా దిగిరావడం ప్రజలకు ఊరట కలిగిస్తోంది. నిన్నటి వరకు రూ. 8 పలికిన కోడిగుడ్డు ధర, రెండు రూపాయలు తగ్గి రూ. 6కి చేరింది. ధర దిగి రావడంతో సామాన్యులు హర్షం వ్యక్తం చేస్తుండగా, పౌల్ట్రీ యజమానులు మాత్రం విచారం వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన ధరలు మరికొన్నాళ్ల పాటు ఉంటే లాభాలు వచ్చేవని వారు చెబుతున్నారు.

తాజాగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో కోడిగుడ్ల ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. గత నెలలో రికార్డు స్థాయికి చేరిన ధర, ఇప్పుడు గణనీయంగా తగ్గడంతో జనాలు ఊపిరి పీల్చుకుంటున్నారు. వంద గుడ్ల హోల్ సేల్ ధర రూ. 775 నుంచి రూ. 575కి పడిపోయింది. రిటైల్ ధర విషయానికి వస్తే ఒక్కో గుడ్డు మీద రూ. 2 తగ్గడంతో సామాన్య ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కానీ పౌల్ట్రీ యజమానుల ఆశలు అడియాశలయ్యాయి. గత కొన్ని రోజులుగా ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు పెరగడం, చలికాలంలో గుడ్డు వినియోగం అధికమవడంతో డిసెంబర్ 22 నాటికి ధర గరిష్ట స్థాయికి చేరింది. అయితే, జనవరి నుంచి పరిస్థితి తారుమారైంది. ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి కోల్‌కతా, అసోం, బిహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ వంటి ప్రాంతాలకు గుడ్లు ఎగుమతి అవుతాయి. ప్రస్తుతం ఆ రాష్ట్రాల్లో కూడా ఉత్పత్తి పెరగడంతో ఎగుమతులు తగ్గి ధర పడిపోయిందని పౌల్ట్రీ యజమానులు చెబుతున్నారు.

"గుడ్డు ధర పెరిగి మంచి లాభాలు వస్తున్నాయన్న ఆనందం ఎంతో కాలం లేకుండా పోయింది. ఒక్క నెల మాత్రమే ధర బాగుంది. ఇదే ధర మరో రెండు నెలలు ఉంటే బాగుండేది. లాభాల బాట పడుతున్న రైతులు ఒక్కసారిగా మళ్లీ నష్టాల్లోకి పోయారు. చలికి పెద్ద కోళ్లు, పిల్ల కోళ్లు చనిపోవడంతో ఆర్థికంగా నష్టపోయాం. ఎగుమతులు తగ్గడంతోనే ధర తగ్గిపోయింది," అని ఎలమంచిలికి చెందిన పౌల్ట్రీ రైతు పాపారెడ్డి తెలిపారు.

ఉమ్మడి విశాఖ జిల్లాలో సుమారు 21 లక్షల కోళ్లు గుడ్లు పెడుతున్నాయి. రోజుకు దాదాపు 20 లక్షల గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. ఒక్కో కోడికి సగటున రూ. 370 ఖర్చు అవుతుండగా, ఏడాదిలో ఒక కోడి సుమారు 340 గుడ్లు పెడుతుంది. రైతుకు ఒక్కో గుడ్డుకు సగటున రూ. 5.10 ఖర్చు అవుతుంటే, ప్రస్తుతం రూ. 5.75 ధర లభిస్తోంది. అయితే, చిల్లర మార్కెట్‌లో ఒక్కో గుడ్డు ధర ఇంకా రూ. 7 వరకు పలుకుతోంది.

## సంబరాల్లో హోం మంత్రి



నక్కపల్లి, జనవరి 15 అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం సారిపల్లివానిపాలెంలోని హోంమంత్రి వంగలపూడి అనిత క్యాంపు కార్యాలయం వద్ద సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఉదయం హోం మంత్రి అనిత భోగిమంటను వెలిగించారు. తదుపరి నియోజకవర్గ పరిధిలో మహిళల కోసం రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ సంబరాల్లో కేరళ నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. హోం మంత్రి అనిత కూడా డ్రమ్స్ వాయిస్తూ సందడి చేశారు. అనంతరం ఎద్దుల బండిని నడిపారు.

# విద్యా శాఖ ఉత్తర్వులపై పీఎస్‌హెచ్‌ఎం ఫోరం నిరసనలు

అమరావతి, జనవరి 15 మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుల విధులపై ఇటీవల పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన ఉత్తర్వులపై పీఎస్‌హెచ్‌ఎం ఫోరం నిరసనలు చేపట్టింది. ఉత్తర్వుల కాపీలను రాష్ట్రంలోని పలుచోట్ల భోగి మంటల్లో వేసి హెచ్‌ఎంలు నిరసన తెలిపారు. తమకు జరుగుతున్న అన్యాయంపై విద్యాశాఖ అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సీవీ ప్రసాద్ తెలిపారు. పీఎ?అబశ్రీశ్రీసహెచ్‌ఎంలను పరిపాలనా విధులకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. ఈ మేరకు పూర్తిస్థాయి జాబ్ చార్ట్ విడుదల చేయాలన్నారు. కాగా ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల ఆవరణల్లో ఉన్న మోడల్ ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎంలు సాధారణ టీచర్ల తరహా విధులు నిర్వర్తించాలని, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు, టీచర్లు పరిపాలనా బాధ్యతలు తీసుకుంటారని ఇటీవల పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

# సినిమా



## మహేష్ బాబు హెల్త్ విషయంలో తీసుకునే జాగ్రత్తలు ఇవే

మహేష్ బాబు సోదరి మంజుల ఘట్టమనేని నటిగా సుపరిచితమే. సినిమాలతోపాటు ఇటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం తన ఆరోగ్య, ఫిట్‌నెస్ విధానాలను పంచుకుంటారు. మహేష్ బాబు కూడా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారని ఆమె తెలిపారు. 14-15 ఏళ్ల వయస్సు నుంచే పండ్లు, గింజలు కొని తెచ్చుకోవడం, ఆరోగ్య పుస్తకాలు చదవడం ప్రారంభించానని చెప్పారు. శ్రీ శ్రీ రవిశంకర్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నట్లు తెలిపారు. తన కుటుంబంలో మహేష్ బాబు కూడా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారని అన్నారు. చిన్నతనంలో తన తల్లి క్యారెట్ జ్యూస్ చేసి ఇవ్వడం ద్వారా వారిలో కూడా ఆరోగ్య స్పృహను పెంచారని పేర్కొన్నారు.

ఆర్గానిక్ ఆహారం తీసుకోవడం అందరికీ అవసరమని మంజుల చెప్పారు. రసాయన పురుగుమందులను ఆహారంలో, భూమిలో చేర్చడం వల్ల కలిగే తీవ్రమైన హానికరమైన ప్రభావాలను ఆమె వివరించారు. దీనిపై మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ఆర్గానిక్ ఆహారం సాధారణ ఆహారం కంటే కొద్దిగా ఖరీదైనదని ఒప్పుకుంటూనే, డిజైనర్ బ్యాగులు లేదా బట్టలపై లక్షలు ఖర్చు చేసేవారు, ఆరోగ్యం కోసం కొద్దిగా ఎక్కువ ఖర్చు చేయడానికి వెనుకాడటం హాస్యాస్పదంగా ఉందని మంజుల ఘట్టమనేని అన్నారు. శరీరాన్ని దేవాలయంతో పోల్చి, దానిని సంరక్షించుకోవడం మన బాధ్యత అని, ఆరోగ్యకరమైన ఆహారం కోసం ఖర్చు చేయడాన్ని రెండుసార్లు ఆలోచించాల్సిన అవసరం లేదని ఆమె చెప్పారు.ఉదయం సూర్యరశ్మి కళ్ళపై పడినప్పుడు, అది మెదడుకు రోజు ప్రారంభమైందని సంకేతం ఇస్తుందని, దీనివల్ల శరీరం సమతుల్యం అవుతుందని, శక్తివంతంగా మారుతుందని చెప్పారు. దీన్ని సర్కేడియన్ రిథమ్ లేదా బయోలాజికల్ క్లాక్ అని పిలుస్తారని ఆమె తెలిపారు. సూర్యాస్తమయం సమయంలో ఎరుపు రంగు కాంతిని చూడటం మనస్సును ప్రశాంతపరుస్తుందని అన్నారు. అలాగే మహేష్ సైతం ఫిట్‌నెస్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటారని.. నిత్యం గంటపాటు కఠినమైన వ్యాయామాలు చేస్తారని అన్నారు. కూరగాయలు, పండ్లు మాత్రమే తింటారని అన్నారు.





## చలికాలంలో నల్ల జీలకర్ర తింటే ఏమవుతుందో తెలుసా..?

చలికాలం వచ్చిందంటే చాలు.. వేడివేడి బజ్జీలు, సమోసాలు వంటి వేయించిన ఆహార పదార్థాలు తినాలనిపిస్తుంది. అదే సమయంలో చలి వల్ల శారీరక శ్రమ తగ్గిపోతుంది. ఫలితంగా శరీరంలో కొవ్వు పేరుకుపోయి బరువు పెరగడం, జీర్ణక్రియ మందగించడం వంటి సమస్యలు మొదలవుతాయి. ఈ సమస్యలన్నింటికీ వంటగదిలో ఉండే నల్ల జీలకర్ర ఒక అద్భుతమైన పరిష్కారం అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.చలికాలంలో నల్ల జీలకర్ర ఎందుకు తినాలి?

బరువును అదుపులో ఉంచుతుంది

చలికాలంలో వ్యాయామం తగ్గడం వల్ల శరీరం కొవ్వును నిల్వ చేసుకుంటుంది. నల్ల జీలకర్ర శరీరంలో కొత్త కొవ్వు కణాలు ఏర్పడకుండా నిరోధిస్తుంది. ఇది సహజంగా బరువు తగ్గడానికి, స్థూలకాయాన్ని నియంత్రించడానికి సహాయపడుతుంది.

గుండెకు రక్షణ కవచం

చలికాలంలో రక్తనాళాలు కుంచించుకుపోవడం వల్ల గుండెపై ఒత్తిడి పెరుగుతుంది. నల్ల జీలకర్ర శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీనివల్ల రక్త ప్రసరణ సాఫీగా జరిగి గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది.

మెటబాలిజం పెరుగుతుంది

సాధారణంగా ఈ సీజన్‌లో జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. నల్ల జీలకర్ర జీవక్రియను వేగవంతం చేస్తుంది. దీనివల్ల తీసుకున్న ఆహారం త్వరగా జీర్ణమవడమే కాకుండా శరీరానికి కావాల్సిన శక్తి అందుతుంది.

కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం

చలికాలంలో చాలా మందిని వేధించే ప్రధాన సమస్య కీళ్ల నొప్పులు. నల్ల జీలకర్రలో ఉండే యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు శరీరంలోని వాపులను తగ్గించి, కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తాయి.

రోగనిరోధక శక్తి పెంపు

చలికాలంలో వచ్చే జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి ఇందులోని యాంటీఆక్సిడెంట్లు సహాయపడతాయి. ఇది శరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది.

నల్ల జీలకర్రను ఎలా వాడాలి?

నల్ల జీలకర్రను దోరగా వేయించి పొడి చేసుకోవాలి.

ప్రతిరోజూ ఉదయం అర టీస్పూన్ పొడిని గోరువెచ్చని నీటిలో లేదా తేనెతో కలిపి తీసుకోవచ్చు.

మీరు తాగే టీలో కూడా చిటికెడు పొడిని కలుపుకోవచ్చు.



## చలికాలంలో జామకాయ తింటే ఏమవుతుంది.

చలికాలం వచ్చిందంటే చాలు మార్కెట్లో ఎక్కడ చూసినా జామకాయలు దర్శనమిస్తాయి. చాలామంది వీటిని కేవలం రుచి కోసం తింటారు. కానీ జామకాయ కేవలం పండు మాత్రమే కాదు.. అది ఒక సూపర్ ఫుడ్. ముఖ్యంగా రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇది ఆపిల్ కంటే మెరుగ్గా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. జామకాయను మీ డైట్‌లో చేర్చుకోవడం వల్ల కలిగే లాభాలేంటో ఇప్పుడు చూద్దాం.

పోషకాల గని: జామలో ఏమున్నాయి?

జామకాయను పోషకాల శక్తి కేంద్రంగా పిలుస్తారు. ఇందులో మన శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి, విటమిన్ ఏ, విటమిన్ కె, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, ఐరన్, జింక్, ఫైబర్, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి.

ఆరోగ్య ప్రయోజనాలు ఇవే

రోగనిరోధక శక్తి పెంపు

జామలో ఉండే విటమిన్-సి చలికాలంలో వచ్చే ఇన్ఫెక్షన్లు, జలుబు, దగ్గు నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఇది తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది.

జీర్ణక్రియకు ప్రాణం మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలతో బాధపడేవారికి జామకాయ ఒక వరప్రసాదం. ఇందులో ఉండే పీచు పదార్థం పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు జీర్ణ ప్రక్రియను సులభతరం చేస్తుంది.

బరువు తగ్గడానికి -మధుమేహానికి

బరువు తగ్గాలనుకునే వారు జామకాయను నిరభ్యంతరంగా తినవచ్చు. ఇది ఆకలిని నియంత్రిస్తూనే తక్కువ కేలరీలను అందిస్తుంది. అంతేకాకుండా ఇది రక్తంలో చక్కెర స్థాయిలను క్రమబద్ధీకరించడంలో సహాయపడుతుంది, కాబట్టి డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా మంచిది.

గుండె ఆరోగ్యం జామలోని పొటాషియం, ఫైబర్ రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

## తొలి మ్యాచ్‌లో భారత్ ఘన విజయం..

అండర్-19 పురుషుల ప్రపంచ కప్‌ను భారత్ విజయంతో ప్రారంభించింది. తొలి మ్యాచ్‌లో ఆ జట్టు అమెరికాను ఆరు వికెట్ల తేడాతో ఓడించింది. గురువారం బులవాయోలో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుని, అమెరికాను 107 పరుగులకే ఆలౌట్ చేసింది. ఆ తర్వాత భారత్ కేవలం 17.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది.

జట్టు కేవలం 39 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి పేలవమైన ఆరంభాన్ని సాధించింది . అమ్రీందర్ గిల్ 1 పరుగులకు, సాహిల్ గార్గ్ 16 పరుగులకు, ఉత్కర్ష్ శ్రీవాస్తవ 0 పరుగులకు, అర్జున్ మహేష్ 16 పరుగులకు, అమోఘ్ అరెపల్లి 3 పరుగులకు ఔటయ్యారు. ఆ తర్వాత అద్నిత్ జాంబ్ 18 పరుగులు చేసి జట్టు స్కోరును 50 దాటించాడు.

చివరికి నితీష్ సుడిని 36 పరుగులు చేసి జట్టును 35.2 ఓవర్లలో 107 పరుగులకు చేర్చాడు. భారతదేశం తరపున హెనిల్ పటేల్ ఐదు వికెట్లు పడగొట్టాడు. వైభవ్ సూర్యవంశీ, దీపేష్ దేవేంద్రన్, ఆర్ఎస్ అంబ్రిస్, ఖిలాన్ పటేల్ తలా ఒక వికెట్ పడగొట్టాడు. ఒక బ్యాట్స్‌మన్ కూడా రనౌట్ అయ్యాడు.108 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. వైభవ్ సూర్యవంశీ కేవలం రెండు పరుగులకే ఔటయ్యాడు. అమెరికన్ పేసర్ రిత్విక్ అప్పిడి బౌలింగ్ లో బౌలింగ్ వేశాడు. వర్షం పడటం ప్రారంభమయ్యే సమయానికి భారత్ నాలుగు ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 21 పరుగులు చేసింది. ఆట తిరిగి ప్రారంభమైనప్పుడు, జట్టుకు 96 పరుగుల సవరించిన లక్ష్యాన్ని ఇచ్చారు.

కెప్టెన్ ఆయుష్ మాత్రే 19 పరుగులకే ఔటయ్యాడు. అతని తర్వాత వేదాంత్ త్రివేది 2, విహాన్ మల్హోత్రా 18 పరుగులు చేసి ఔటయ్యారు. ఆ తర్వాత వికెట్ కీపర్ అభిజ్ఞాన్ కుందు కనిష్క్ చౌహాన్‌తో కలిసి 18వ ఓవర్‌లో జట్టుకు విజయాన్ని అందించాడు. కుందు 42, కనిష్క్ 10 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు.

అమెరికా తరఫున రిత్విక్ అప్పిడి రెండు వికెట్లు పడగొట్టాడు. రిషబ్ సింపి, ఉత్కర్ష్ శ్రీవాస్తవ తలా ఒక వికెట్ తీసుకున్నారు. షబరీష్ ప్రసాద్, ఆదిత్ కప్పా వికెట్ తీసుకోలేదు. భారత్ తరపున ఐదు వికెట్లు తీసిన హెనిల్ పటేల్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యాడు.

టాంజానియాను వెస్టిండీస్ ఓడించింది. గ్రూప్ డిలో, విండ్‌హూక్‌లో వెస్టిండీస్, టాంజానియా మధ్య జరిగిన మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టాంజానియా 122 పరుగులకు ఆలౌట్ అయింది. దయాళన్ థక్రార్ 26 పరుగులు, దర్పన్ జోబన్‌పుత్ర 19 పరుగులు చేశారు. వెస్టిండీస్ తరపున విటెల్ లాస్ 3 వికెట్లు పడగొట్టారు. బ్యాటింగ్‌లో తనేజ్ ఫ్రాన్సిస్ 52 పరుగులు, వికెట్ కీపర్ జుల్ ఆండ్రూ 44 పరుగులు చేసి జట్టుకు 5 వికెట్ల విజయాన్ని అందించారు. జింబాబ్వే, స్కాట్లాండ్ మధ్య జరిగిన గ్రూప్ సి మ్యాచ్ డ్రాగా ముగిసింది.

వార్మప్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ భారత్‌ను ఓడించింది. ఇండియా, ఖూూ కాకుండా, గ్రూప్ దీలో బంగ్లాదేశ్, న్యూజిలాండ్ కూడా ఉన్నాయి. ఆయుష్ మాత్రే నేతృత్వంలోని జట్టులో వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా వంటి వర్ధమాన ఆటగాళ్ళు ఉన్నారు. దక్షిణాఫ్రికాను 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసిన తర్వాత భారత జట్టు అండర్-19 ప్రపంచ కప్‌కు చేరుకుంది. అయితే, ఇంగ్లాండ్‌తో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో ఓటమిని ఎదుర్కొంది.

భారత్: ఆయుష్ మ్హాత్రే ( కెప్టెన్ ), వైభవ్ సూర్యవంశీ, వేదాంత్ త్రివేది, విహాన్ మల్హోత్రా, అభిజ్ఞాన్ కుందు (వికెట్ కీపర్), హర్వాన్ష్ పంగాలియా, ఆర్ఎస్ అంబ్రిస్, కనిష్క్ చౌహాన్, హెనిల్ పటేల్, దీపేష్ దేవేంద్రన్, ఖిలాన్ పటేల్.

అమెరికా: ఉత్కర్ష్ శ్రీవాస్తవ (కెప్టెన్), అమ్రీందర్ గిల్, సాహిల్ గార్గ్, అర్జున్ మహేష్ (వికెట్ కీపర్), రిత్విక్ అప్పిడి, అద్నిత్ జంబ్, అమోఘ్ ఆరేపల్లి, నితీష్ సుదిని, శబరీష్ ప్రసాద్, శివ్ షాని, అదిత్ కప్పా, రిషబ్ షింపి.

భారతదేశం ఐదు -19 ప్రపంచ కప్ టైటిళ్లను కలిగి ఉంది. అండర్-19 ప్రపంచ కప్ చరిత్రలో భారతదేశం అత్యంత విజయవంతమైన జట్టు. ఈ జట్టు ఐదుసార్లు (2000, 2008, 2012, 2018, 2022) టైటిల్‌ను గెలుచుకుంది. అదే సమయంలో 2006, 2016, 2020, 2024లలో రన్నరప్‌గా నిలిచింది.

ప్రస్తుత ఛాంపియన్లు ఆస్ట్రేలియా, 2024 ఫైనల్‌లో భారత్‌ను ఓడించి ట్రోఫీని గెలుచుకుంది. ఆస్ట్రేలియా నాలుగుసార్లు టైటిల్‌ను గెలుచుకుంది. పాకిస్తాన్ రెండుసార్లు గెలిచింది. వెస్టిండీస్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, ఇంగ్లాండ్ ఒక్కొక్కటి అండర్-19 ప్రపంచ కప్‌ను గెలుచుకున్నాయి.



## కెరీర్‌లో మర్చిపోలేని బ్యాడ్ డే

అండర్-19 ప్రపంచకప్ 2026 గ్రూప్-ఏలో భాగంగా భారత్ వర్సెస్ అమెరికా మధ్య జరుగుతున్న తొలి మ్యాచ్‌పై వరుణుడు నీళ్లు చల్లాడు. మొదట బ్యాటింగ్ చేసిన అమెరికా జట్టును భారత బౌలర్లు 107 పరుగులకే కుప్పకూల్చారు. అయితే, సులభమైన లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే గట్టి షాక్‌లు తగిలాయి. భారత్ విజయానికి చేరువలో ఉన్న సమయంలో భారీ వర్షం పడటంతో ఆట తాత్కాలికంగా నిలిచిపోయింది. ఈ లోపే టీమిండియా యంగ్ ప్లేయర్ వైభవ్ సూర్యవంశీ రూపంలో బిగ్ షాక్ తగిలింది.వైభవ్ సూర్యవంశీ వైఫల్యం -- కోహ్లీ రికార్డు మిస్..ఈ మ్యాచ్‌లో అందరి దృష్టి టీమిండియా ఓపెనర్ వైభవ్ సూర్యవంశీపైనే ఉంది. అతి పిన్న వయసులో అండర్-19 వరల్డ్ కప్‌లో ఆడుతున్న వైభవ్, విరాట్ కోహ్లీ పేరిట ఉన్న ఒక అరుదైన రికార్డును బద్దలు కొడతాడని అందరూ భావించారు. అయితే, అమెరికా బౌలర్ ఋత్విక్ అప్పిడి వేసిన అద్భుతమైన బంతికి వైభవ్ కేవలం 2 పరుగులకే క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దీంతో కోహ్లీ నెలకొల్పిన చారిత్రాత్మక మార్కును చేరుకోవడంలో వైభవ్ విఫలమయ్యాడు.

భారత జట్టులో ఆందోళన..

స్వల్ప లక్ష్యమే అయినప్పటికీ, వర్షం పడే సమయానికి భారత్ కీలక వికెట్లు కోల్పోయింది. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ పూర్తిగా రద్దయితే, డక్‌వర్త్ లూయిస్ (ఋూూ) పద్ధతి ప్రకారం ఫలితం ఎలా ఉంటుందనే ఆందోళన అభిమానుల్లో నెలకొంది. ప్రస్తుతం గ్రూప్-ఏలో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలవాలంటే ఈ మ్యాచ్‌లో విజయం భారత్‌కు చాలా కీలకం.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H No: 21-119, West Ibrahimpatnam, Krishna, Andhra Pradesh - 521456. . Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2844. Ph:9849707349 email:kvp6858@gmail.com